## ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి



ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్పీ రావుల గిరిధర్

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 12 : హనుమాన్ జయంతి ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ ఆలయంలో హిందు వాహిని, భజరంగ్‌దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎస్పీ పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా హనుమాన్ శోభాయాత్ర బందోబస్తును పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఖచ్చితంగా వలంటీర్స్ ఏర్పాటు చేసుకొని ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజేలను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లు, బ్యాండ్, సాంప్రదాయ నృత్యాల ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి వారిపై జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేశామని, అటువంటి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు కృష్ణయ్య, నరేశ్, రవిపాల్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ , ఎస్సైలు హరిప్రసాద్, నరేశ్, జలందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ మండలాల విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభం



అరెపల్లిలో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, ఏప్రిల్ 12 : ఆత్మకూర్ మండలంలోని అరెపల్లి గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించి తిలకించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు యుగేందర్ రెడ్డి, తిరుపతయ్య, రేచింతల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్, ఆత్మ కూర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాయిత్రీ, బీఆర్‌ఎస్ మండల అధ్య క్షుడు రవికుమార్‌యాదవ్, అలాగే వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

పెద్దమందడి, ఏప్రిల్ 12: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని వెల్టూరు, చిలకటోనిపల్లి గ్రామాల్లో ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసిన 24గంటల్లో రైస్‌మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేశ్, రామ చంద్రయ్య, కుర్మన్న, వెంకటయ్య, సత్తన్న, యాదయ్య, విక్రమ్‌రెడ్డి, రాములు, బొడ్డన్న, అనంతరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వివేక్‌సాగర్, శేఖర్, రాజు, శ్రీనవాస్, చంద్ర శేఖర్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొత్తకోట, ఏప్రిల్ 12: మండలంలోని కనిమెట్ట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ప్రారంభించారు. అనంతరం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ రెడ్డి చర్లపల్లి శేఖర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి పోటీలు

గోపాల్‌పేట, ఏప్రిల్ 12 : కోదండ రామస్వామి జాతర సందర్భంగా సోమవారం నుంచి ఆలయ ఆవరణలో అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. 14న సీనియర్ వృషభరాజుల బల ప్రదర్శన, మొదటి బహుమతిగా రూ.70వేలు (గీతా కార్మిక సంఘం), రెండో బహుమతిగా రూ. 50వేలు ( కనకదుర్గ వైన్స్), మూడో బహుమతిగా రూ. 30వేలు (కొంకలి అనూష), నాలుగో బహుమతిగా రూ. 20 వేలు (కొంకలి రామస్వామి), ఐదో బహుమతిగా రూ. 15వేలు (ఆర్.ఎస్.రెడ్డి పెట్రోల్ బంక్ ) ఆరో బహుమతిగా రూ. 10వేలు ( రెడ్యానాయక్ ) నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే 15వ తేదీన న్యూ క్యాటగిరీ వృషభరాజముల బలప్రదర్శన, 16న ఆరు పల్ల సైజ్ వృషభరాజుల బల ప్రదర్శన 17న ట్రాక్టర్ రివర్స్ గేర్ మండల స్థాయి పోటీలు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 3వేలు, రెండో బహుమతిగా రూ. 2 వేలు, మూ డో బహుమతిడా రూ.వెయ్యి అందజేయనున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలకు ప్రవేశ రుసుం రూ. 916, ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీదారులకు ప్రవేశ రుసుం రూ. 100 చెల్లించాలని తెలిపారు. వివరాలకు 9652848266, 9652150669 సంప్రదించాలన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/
ASST.REGISTRAR OF CHITS
AT MAHABUBNAGAR
Arbitration case No.362 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD.,
...DISPUTANT/PETITIONET
And
M. Budya and Others ...OPPONENTS
NOTICE
2. K. Venkatesh S/o Kondaiah, Aged: 36 years, Occ: Junior Assistant, O/o. K.D.R. Govt. Polytechnic Wanaparty. Cell No. 9052596670.
3. G. Srinivasulu S/o Rukkaiah, Aged: 35 years, Occ: Junior Assistant, O/o. Govt. Polytechnic college, Gadwal Jogulamba Dist. Cell No. 9010369786.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
**ABDULKHADER** Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE
★ G+2, 200 yards, 5000 SFT, 5years old, North face 30 ft road, near Pasula Kistareddy Function Hall, Shasaheb gutta, Bhageeratha colony road, MBNR.Cont. owner **8096806161.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748



జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శోభాయాత్ర



వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్వామి వారి శోభాయాత్ర

# వైభవంగా హనుమాన్ జయంతి

- మార్మోగిన శ్రీరామ నామస్మరణ

గద్వాలటౌన్/ మల్దకల్/ మదనాపురం/ గోపాల్‌పేట/ పెబ్బేరు, ఏప్రిల్ 12 : అంజని పుత్ర...శ్రీ రామధూత... శిరసా నమామి అంటూ భక్తులు ఆంజనేయ స్వామిని భక్తితో కొలిచారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో వివిధ మండలాలు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో స్వామి వారికి విశిష్ట పూజ లు నిర్వహించారు. ఆలయాల్లో హనుమాన్ చాలీసా పఠ నం, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో శ్రీరామ నామస్మరణతో మార్మోగగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వామివారి శోభాయాత్ర చేపట్టారు. వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రాల్లో ప్రధాన రహదారుల గుండా యాత్ర వైభవంగా సాగింది. గోపాల్‌పేట మండల కేంద్రంలో మహిళల కోలాటాలుతో శోభాయాత్ర నిర్వహించారు. పెబ్బేరులో స్థానిక హిందూ జాగృతి ఆధ్వర్యంలో మిట్ట ఆంజనేయస్వామి ఆలయం నుంచి వీరంపేట ఆంజనేయస్వామి ఆలయం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ధరూరు మండల కేంద్రంలో అడవి ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



గోపాల్‌పేటలో హనుమాన్ జయంతి సందర్భంగా కోలాటాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న మహిళలు



పెబ్బేరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

## పిల్లలకు ఈత నేర్పేందుకు వెళ్లి తండ్రి మృతి

గోపాల్‌పేట, ఏప్రిల్ 12 : పిల్లలకు ఈత నేర్పేం దుకు చెరువు వద్దకు వెళ్లిన తండ్రి ప్రమాదవశాత్తు బురదలో చిక్కుకొని మృతి చెందిన ఘటన బుద్ధారంలో చోటు చేసుకున్నది. ఏఎస్సై రాములు కథనం మేరకు.. మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఏర్పుల శ్రీశైలం (41) అతడి భార్య మంగమ్మ వేసవి కాలం కావడంతో శనివారం వారి పిల్లలు శివ గణేశ్, శివ కార్తీక్‌ను గ్రామ శివారులోని చెరువు వద్దకు ఈతకు తీసు కెళ్లారు. ఈత నేర్చుకునేం దుకు మంగమ్మ పిల్లల నడుముకు ఖాళీ ప్లాస్టిక్ క్యాన్లు కడుతుండగా, శ్రీశైలం ఒక్కసారిగా నీటిలో కొర్రు వేసి బురదలో చిక్కుకున్నాడు. ఎంతకీ బయటికి రాక పోయేసరికి భార్య, పిల్లలు గ్రామస్తులకు సమాచారం అందించారు. నీటిలో వెతుకగా, సాయంత్రం అతడి శవం లభించింది. మృతుడి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 12: రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఇటిక్యాల పీఎస్ పరి ధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాలిలా.. గద్వాల్‌కు చెందిన కల్యాణ్‌కుమార్ శుక్రవారం రాత్రి వల్లురూలో తమ బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కి తన బైక్‌పై బయలుదేరాడు. మార్గం మధ్యలో మునగాలశివారు మామిడితోట వద్ద రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు ఉన్నారు. భార్య సరోజ ఫిర్యాదు మేరకు ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఇంటి ముందు తిరగొద్దని వ్యక్తిపై దాడి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 12 : ఇంటి ముందు తిరగవద్దని ఓ వ్యక్తిపై తీవ్ర స్థాయిలో దాడి చేసిన ఘటన కేటీదొడ్డి మండలంలోని ఈర్లబండ గ్రామంలో చోటు చేసుకున్నది. బాధితుడు రాయుడు కథనం మేరకు.. శుక్రవారం గ్రామంలోని మద్దెల వెంకటన్న ఇంటి ముందు నుంచి మరుగు దొడ్డి వెళ్లేందుకు తన తల్లి వెళ్తున్న క్రమంలో మా ఇంటి ముందు వెళ్లకూడదని, ఇటు వైపు తిరగవద్దని ఉద్దేశంతో మద్దెల వెంకటన్న, మద్దెల వీరన్న, మద్దెల రంగన్న, మద్దెల నాగరాజు, మద్దెల మాణిక్యమ్మ అందరూ కలిసి తనతోపాటు తన తల్లితో పాటు తనభార్యపై కర్రెలు, రాళ్లతో దాడి చేశారని ఆరోపించారు. తనపై జరిగిన దాడిపై కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా...అక్కడ అధికారులు,సిబ్బంది పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు వివరించిన పోలీసులు దృష్టి సారించడం లేదని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఉన్నతా పోలీస్ అధికారులను కలిసి న్యాయం చేయాలని కోరేం దుకు వచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో వివరించాడు. ఈ విషయంపై కేటీదొడ్డి ఎస్సై శ్రీనివాస్‌ను వివరణ కోరగా... రాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. అనంతరం జరిగిన ఘటనపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

## విద్యుత్ వైర్లు తగిలి డీసీఎం దగ్ధం

- లింగాపురం శివారులో ఘటన



విద్యుత్ ప్రమాదంలో దగ్ధమైన డీసీఎం వాహనం

గట్టు, ఏప్రిల్ 12 : 11కేవీ విద్యుత్తు వైర్లు తగిలి అగ్ని ప్రమాదం సంభవించి డీసీఎం దగ్ధమైన ఘటన మండలంలోని లింగాపురం శివారులో లింగాపురం–తుత్తినోనిదొడ్డి రోడ్డు సమీపంలో శనివారం చోటుచేసుకున్నది. రైతులు, స్థానికుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో బొప్పా యిను సాగుచేశారు. పంట చేతికివచ్చింది. సిద్ధం చేసిన బొప్పాయిని అన్‌లోడ్ చేయడా నికి డీసీఎం పొలం వద్దకు చేరుకుంటున్న క్రమంలో డీసీఎంకు తక్కువ ఎత్తులో ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లు తగలాయి. ఈ సమయంలో అగ్నిప్రమాదం సంభవించి డీసీఎంలో మంటలు వ్యాపించాయి. మంటలు డీజిల్ ట్యాంక్ వద్దకు చేరుకుని పేలుడు సంభవించి వాహనం పూర్తిగా దగ్ధమైంది. అప్రమత్తమైన స్థానికులు డ్రైవర్‌ను కాపాడడంతో ఆయనకు స్వల్పగాయాలయ్యాయి. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తీ సుకొచ్చిన ప్రయోజనం లేక పోయింది. కాగా ఎలాంటి ప్రాణ నష్టం జరుగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలి



సెమినార్‌లో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 12 : వ్యవస్థ మార్పు , సామాజిక అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో భారత రాజ్యాంగం –సామాజిక న్యాయం అనే అంశంపై కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ జయంతిలను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో టీఎస్ యూ టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిప్రసాద్‌గౌడ్, డి.కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్, కోశాధికారి తిమ్మప్ప, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ, పెన్షన్‌దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ లక్ష్మన్ నాయక్, చిరంజీవి, మురళి, అయోధ్యరాముడు, రాముడు పాల్గొన్నారు.





చందాపూర్‌లో మొక్కలు నాటి నీరు పడుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## మొక్కలు నాటి సంరక్షించాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 12: మొక్కలు నాటి సంరక్షించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధాంసింగ్ అన్నారు. శనివారం వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3,4 ఆధ్వర్యంలో వనపర్తి మండలం చందాపూర్‌లో నిర్వహిస్తున్న వేసవి క్యాంప్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సహాయ ప్రోగ్రాం అధికారి వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

పెద్దమందడి, ఏప్రిల్ 12: చిన్నారులకు పౌష్టికా హారాన్ని సక్రమంగా అందించాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. శనివారం మండలంలోని మంగంపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి బాలింతలు, గర్భిణులు, చిన్నారులు హాజరు కాగా వారికి పౌష్టికా హారంపై అవగాహన కల్పించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శుభ్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీవో నిర్మల, ఏఎన్ఎం హరతి, చిన్న మ్మ, ఆశ వర్కర్, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



నేతువానిపల్లి తండాలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న టీచర్లు

### గర్భిణులకు సీమంతాలు

మల్దకల్, ఏప్రిల్ 12 : మండలంలోని నేతువానిపల్లి గ్రామ తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షంలో భాగంగా గర్భిణులకు సీమంతాల కార్యక్రమాన్ని టీచర్లు భాగ్యలక్ష్మి, బాలమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులుప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని కేంద్రాలకు వచ్చి భుజించాలని సూచించారు. అలాగే ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించి చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తకోట, ఏప్రిల్ 12 : కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కొత్తకోట మండల అమడ బకుల గ్రామ మాజీ సర్పంచ్ గజ్జల అనురాధ శ్యామ్ సుందర్ గౌడ్ దంప తులు, వారి కుమారులు గజ్జల కేశవ సాయికృష్ణగౌడ్, డాక్టర్ శరత్‌చంద్రగౌడ్ శనివారం రూ.2,51,116ల విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందజేశారు. అనంతరం అయ్యప్ప సేవా సమితి సభ్యులు దాతలను శాలువాతో స న్మానించారు.

## భక్తి శ్రద్ధలతో రథోత్సవం

వడ్డేపల్లి, ఏప్రిల్ 12: మండంలోని కొంకలలో నీలకం తేశ్వర స్వామి జాతర సందర్భంగా శనివారం సాయంత్రం రథోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారికి పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జాతరను పురస్కరించుకొని నృత్యపో టీలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వడదెబ్బపై ప్రజలకు అవగాహన

పాన్‌గల్, ఏప్రిల్ 12 : మండలంలోని కేతేపల్లిలో వైద్యాధికారులు రాంచందర్, శ్రీలక్ష్మి వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం ఈజీఎస్ కూలీలకు అవగాహన కల్పించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడి గాల్పుల కారణంగా వడ దెబ్బ తగిలే అవకాశం ఉందని, కానీ ప్రాణాంతకం కాదని తెలిపారు. మండు వేసవి సమయంలో ఎక్కువ తిరగరాదని, మద్యం తాగడం, రోడ్లపై తినుబండారాలు, ఆహారపదార్థాలు, రంగు పా నీయాలు తీసుకోవద్దని తెలిపారు. వడ దెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశంలో ఉంచి, తడిగుడ్డతో శరీరాన్ని తుడవాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపిన ద్రావణం తాగించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సంధ్య, చిన్నమ్మ పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల రూరల్, ఏప్రిల్ 12 : మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ అనురాధ అన్నారు. శుక్రవారం మండలంలోని కాకులారం గ్రామంలో ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 కుట్టు మిషన్ల ద్వారా 30 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్ రూప, శిరీష పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి

పెద్దమందడి , ఏప్రిల్ 12: విద్యా సంవత్సరంలో నిర్వహించాల్సిన పరీక్షల నిర్వహణ, వివిధ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఎంఈవో బాణం విష్ణు అన్నారు. మండలంలోని గట్లఖానాపూర్, మంగంపల్లి పాఠశాలలో కొనసాగుతున్న ఎస్ఏ–2 పరీక్షల నిర్వహణను శనివారం ఆయన పరి శీలించారు.

## సరస్వతీ పాఠశాలలో ఓపెన్‌హౌస్ వేడుకలు

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 12: మండలంలోని సరస్వతి పాఠశాలలో శనివారం ఓపెన్ హౌస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడమే ఓపెన్ హౌస్ ముఖ్య ఉద్దేశమన్నారు. సృజనాత్మకతతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థులు చదువుపై ఆసక్తితోపాటు భవిష్య త్‌లో ప్రయోజకులవుతారని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోస్ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాలటౌన్, ఏప్రిల్ 12: జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో మే నెలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి జితేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. శిక్షణా శిబిరాల నిర్వహణకు ఆసక్తి గల పీడీలు, పీఈటీలు, సీనియర్ జాతీయ క్రీడాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. నెలరోజుల పాటు శిక్షణ కొనసాగు తుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు ఇండోర్ స్టేడియం కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. వివరాలకు 9440081152, 8247485432 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సెలవుదినాల్లో దరఖాస్తులు స్వీకరణ

ఇటిక్యాల, ఏప్రిల్ 12: ప్రభుత్వం ప్రక టించిన రాజీవ్ యువశక్తి పథకానికి దర ఖాస్తులను సెల వుదినాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో అజర్‌మొయుద్దీన్ తెలిపారు. పథకంలో లబ్ధిదారుల ఎంపికకు గానూ దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిపో తున్నం దున సెల వుదినాలున్నాయనే ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఎప్పటిలాగే కార్యాలయం పనివేళలో దర ఖాస్తుల స్వీకరణ ఉంటుందని, దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## నీటి సరఫరాలో అంతరాయం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 12 : వనపర్తి పట్ట ణానికి సరఫరా అయ్యే రామన్‌పాడు నీటి సర ఫరాలో అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ సిబ్బంది శేఖర్ తెలిపారు. రామన్‌పాడు నుంచి మంగంపల్లి ద్వారా సరఫరా అయ్యే పైపులైన్ రాజనగరం క్రాస్ రోడ్డు వద్ద లీకేజీ ఏర్పడిందని, లీకేజీ మరమ్మతుల కోసం నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని కేడీఆర్‌నగర్, రాంనగర్, బసవన్నగడ్డ, నందిహిల్స్, ఆర్టీసీ కాలనీ, న్యూ గంజ్, ఐజయ్య కాలనీ, పీర్లగుట్ట, టీచర్స్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, మెట్టుపల్లి, వెంగల్‌రావు కాలనీ, రామాలయం, తిరుమల కాలనీ, భగత్‌సింగ్ నగర్, పాతకోట, వైశ్యనాయక్ తండాలో నీటి సర ఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. శని, ఆదివారాల్లో మరమ్మ తులు పూర్తి చేసి నీటిని సర ఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు. ప్రజలు ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకొని సహకరించాలన్నారు.

## నూతన విడిది గృహానికి భూమిపూజ

మల్దకల్, ఏప్రిల్ 12 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంక టేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నూతన విడిది గృహానికి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి భూమిపూజ చేశారు. కర్నూల్ జిల్లా కోడుమూర్ పట్ట ణానికి చెందిన తట్టె శంకరమ్మ, సిద్ధప్ప దంపతులు భక్తుల కోసం విడిది భవన నిర్మాణానికి పూనుకకున్నారు. దీనికి గానూ శనివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం దాతను ఆలయ చైర్మన్ స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో చంద్ర శేఖర్ రెడ్డి, పద్మారెడ్డి, చంద్ర శేఖర్ రావు, ఆలయ సిబ్బంది, పూజారులు అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణస్వామి విగ్రహం వితరణ

మల్దకల్, ఏప్రిల్ 12 : మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీకృష్ణస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన భక్తుడు మాజీ సర్పంచ్ దామోదర్ కుమారులు టీచర్ నర్సింహులు, లెక్చరర్ సత్యన్న , మాజీ సర్పంచ్ రామకృష్ణ దంప తులు వారి కుటుంబ సభ్యులు శ్రీకృష్ణస్వామి విగ్రహన్ని వితరణ చేశారు. విగ్రహం విలువ రూ.5.90లక్షల ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు పాండుస్వామి, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారించాలి

అమరచింత, ఏప్రిల్ 12 : ఆత్మకూర్ పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పడిన తాగునీటి ఎద్దడిని నివారించి మంచినీటిని సరఫరా చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. శని, ఆది, సోమవారాలు మూడు రోజులు వరుసగా సెల వులు రావడంతో మున్సిపల్ అధికారులతోపాటు ఎవరూ అందుబాటులో ఉండరని ఆందోళన పడు తున్నారు. ఇప్పటికే ఐదు, పది వార్డులతోపాటు పలు వార్డుల్లో మంచి నీటి బోర్లు మరమ్మతుకు గురికావడంతో రెండు, మూడు రోజుగా ఆయా కాల నీ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బం దులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆత్మకూ ర్ పట్టణంలో బోర్లకు మరమ్మ తులు చేయించి మంచినీటి ఎద్దడిని నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సర్వర్ ఇబ్బందితో నిరుద్యోగులకు ఆటంకం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 12 : రాజీవ్ యువ వికాస్‌కు దరఖాస్తు చేసుకునేందుకు సర్వర్ డౌన్‌లతో నిరుద్యోగ యువకులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షల మంది నిరుద్యోగ యువత ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. మరికొంత మంది యువతీ యువకులు దర ఖాస్తు చేసుకునేం దుకు ఇంట ర్నెట్ సెంటర్లకు వెళితే సైట్ ఓపెన్ అవ్వడం లేదని నిరు ద్యోగులు వెల్లడించారు. చదువు అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించడం యువ వికాస్ పథకంలో లేకపోవడంతో ఇప్పటికే 12ల క్షలు వరకు దరఖాస్తులు వచ్చాయని నిరు ద్యోగ యువత పెదవి విరుస్తున్నారు. ఈనెల 14వ తేదీ వరకే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండడంతో మరికొంత మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే అవకాశం కొల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి వెబ్‌సైట్‌ను సరిచేయడంతో పాటు దరఖాస్తు తేదీని పొడిగించాలని నిరు ద్యోగులు కోరుతున్నారు.

## విద్యార్థులకు వెండి పతకాలు బహూకరణ

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 12 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ , తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు శనివారం గ్రామ ప్రముఖులు మురళీకృష్ణ తండ్రి స్వర్గీయ నర్సింహులు జ్ఞాపకార్థం వెండి పతకాలను బహూ కరించారు. విద్యార్థులు కె.గణేశ్, శేఖర్, సాయిలకు శనివారం హెచ్ఎం కాళిదాస్ చేతులమీదుగా వెండి ప తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వెండి పతకాలను బహూకరిస్తున్న దృశ్యం